నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12


## రేపు మర్పల్లికి రామన్న రాక



- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోకు మంత్రి కేటీఆర్ హాజరు
- ఏర్పాట్లను పరిశీలించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు రంజిత్‌రెడ్డి
- నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు

8

## ప్రలోభాలకు లొంగకండి ప్రగతికి ఓటేయండి

- కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి గోసపడొద్దు
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- కొడంగల్ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం



జనంతో కిక్కిరిసిన సభా ప్రాంగణం



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి

# పాలమూరు-రంగారెడ్డి నీళ్లతో లక్ష ఎకరాలు పారిస్తాం

## నిండు కుండలా ఉన్న ఇబ్రహీంపట్నం చెరువును చూస్తే సంబురంగా ఉన్నది

**"పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో** లక్ష ఎకరాలకు నీళ్లు పారించి తీరుతాం.. నిండుకుండలా ఉన్న ఇబ్రహీంపట్నం చెరువును చూస్తే ఎంతో సంబురమనిపిస్తున్నది.. మునుగోడు దగ్గర నిర్మిస్తున్న రిజర్వాయర్ ద్వారా వంద చెరువులను నింపుకొని ఈ ప్రాంతానికి కృష్ణా నీళ్లు అందిస్తాం.. " అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం శివారులోని ఖానాపూర్ గేటు వద్ద మంగళ వారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరై ప్రసంగించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలకు కృష్ణా నీరు రావాల్సిన అవసరం ఉందని, విశ్వప్రయత్నం చేసి ఈ ప్రాజెక్టును తెస్తే కాంగ్రెసోళ్లు 196 కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. దేవుని దయ వల్ల అన్ని క్లియరెన్స్‌లు రావడంతో ఎత్తిపోతలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించినట్లు తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డుతో ఇబ్రహీంపట్నం స్వరూపమే మారిపోనున్నదన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేసుకున్నామని, త్వరలో పండ్లమార్కెట్, లక్షమందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్‌కాన్ కంపెనీ కొలువుదీరనున్నాయన్నారు. మరింత అభివృద్ధి జరుగాలంటే మరోసారి కిషన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెసోళ్లు రైతుబంధును దుబారా ఖర్చు, ధరణిని ఎత్తివేస్తామంటున్నారన్నారు. ధరణి, రైతుబంధు ఉండాలో, పోవాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 14(నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..

- రీజినల్ రింగ్ రోడ్డుతో ఇబ్రహీంపట్నం స్వరూపమే మారిపోతది
- ఈ ప్రాంతంలో ఎక్కువమందికి దళితబంధు ఇచ్చే బాధ్యత నాది
- కిషన్‌రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి
- కలెక్టరేట్, పండ్ల మార్కెట్, లక్షమందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్‌కాన్ కంపెనీ ఇక్కడే..
- ఇవన్నీ జరుగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి
- కాంగ్రెసోళ్లు రైతుబంధును దుబారా ఖర్చు అంటున్నారు..
- ధరణి , రైతుబంధు ఉండాల్నా.. పోవాల్నా ప్రజలు ఆలోచించుకొని ఓటేయాలి
- ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్